

**డా॥ మైలవరపు శ్రీనివాసరావు**
ఎం.ఏ. (తెలుగు), ఎం. ఏ. (సంస్కృతం), పిహెచ్.డి.
ప్రిన్సిపాల్, కె. యల్. యన్. సంస్కృత కళాశాల,
5-21-37, 2/6 బ్రాడీపేట, గుంటూరు - 2.
ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 91 - 0863 - 2354611
సెల్ : 9866700425

# భద్రాద్రి (భద్రాచలం) చరిత్ర

భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో జిల్లా ముఖ్య కేంద్రం అయిన ఖమ్మం పట్టణానికి దాదాపు 150 కి.మీ. దూరంలో పవిత్ర గోదావరి నది ఒడ్డున ఉన్న క్షేత్రం “భద్రాచలం”. దీనినే “భద్రాద్రి” అని కూడా పిలుస్తారు.

దేవతలందరూ తమ ధనాన్ని నిలువ చేసుకునే ఒక ఖజానా వంటి పర్వతం “మేరువు”. ఆ మేరు పర్వతానికి కుమారుడైన ‘భద్రుడ’నే పర్వతం చాలా కాలం తపస్సు చేసి తన తపశ్శక్తి కారణంగా విష్ణువుని ప్రత్యక్షం చేసుకోగలిగాడు. ‘వరం కోరుకో’మ్మనగానే భద్రుడు “శ్రీహరీ! నువ్వెప్పుడూ నా శిరోభాగం (తల) మీదనే నిలిచి ఉండాలి” అని కోరాడు. శ్రీహరి కూడా భద్రుని తపస్సుకీ - నిస్స్వార్థమైన ఈ కోరికకీ ఆనందపడి “ప్రస్తుతం అది సాధ్యం కాదుగానీ, కలియుగంలో రామావతారంలో సీతా లక్ష్మణ సమేతుణ్ణై నీ తల మీద తప్పకండా ఉంటా”నని అనుగ్రహించాడు.

తన తల మీద రాముడు సీతా లక్ష్మణ సమేతుడై వెలియ బోతున్నాడని తెలిసినంతలోనే భద్రుడు, తన మానవ రూపాన్ని విడిచి, శాశ్వతంగా పర్వత రూపంలోనే ఉంటాననీ శ్రీరామ నవమి పర్వదినం జరిగే ఆ ఒక్క రోజున మాత్రం రామచంద్రుని పెళ్లిని కన్నులారా తిలకించడానికి మానవ రూపాన్ని ధరిస్తాననీ, అన్నాడు. అప్పటి నించీ ఇప్పటి వఱకూ మరింకెంతెంత కాలమో కూడా భద్రుడు రామ కల్యాణానికి “శ్రీరామ నవమి రోజు”న వస్తూనే ఉంటాడు.

అలాటి భద్రాద్రిలో “శ్రీరామ నవమి” కి - అంటే - రాముని వివాహం రోజున ప్రత్యేకమైన ఏర్పాట్లు (హరి కథలు, బుఱ్ఱ కథలు, ఉపన్యాసాలు, కల్యాణ వ్యాఖ్య, సంగీత కచేరీలు) రంగరంగ వైభవంగా జరుగుతాయి. అథమ పక్షం ఎనిమిది లక్షల మంది భక్తులు ఈ వివాహానికి విచ్చేస్తారు.

ఈ ఆలయంలో ఒక ప్రత్యేకత ఉంది.

1. గోలుకొండ నవాబైన తానీషా కొలువులో తహసీల్దారుగా పనిచేసే కంచర్ల గోపన్న, తనకున్న అపార రామ భక్తితో ప్రభుత్వ ద్రవ్యంతో ఆలయాన్ని కట్టించాడు. తానీషా అతనికి జైలు శిక్ష విధించాడు. కొరడాలతో కొట్టించాడు. ఒకనాటి రాత్రి రామలక్ష్మణులు మారువేషాలతో తానీషా వద్దకు వచ్చి ఆ సొమ్మును చెల్లించి గోపన్నని విడిపించారు. అప్పటినుంచి గోపన్న పేరు ‘రామదాసు’ గా మారింది. అతని భక్తి మొత్తం అతను రాసిన దాశరథీ శతకంలో కన్పిస్తుంది. జైల్లో ఉండగా అతను రాసిన కీర్తనలు రామదాసు కీర్తనలుగా వినపడుతూ ఉంటాయి.
2. రాముని ఎడమ తొడ మీద సీతమ్మ కనిపిస్తుంది. లక్ష్మణుడు తప్ప రాముని మిగిలిన తమ్ములు విగ్రహ రూపంలో కూడ పెళ్లిలో కనబడరు. కుంకుమతో కలిసిన రక్తాక్షతలని ఇస్తారు. వాటిని తలని ధరించిన వారికి ఏ కోరిక కోరితే అది తీరుతుంది. ముఖ్యంగా సంతానం లేని వారికి సంతాన ప్రాప్తికి భద్రాచలం అక్షతలు ప్రసిద్ధి. దేవుడి తలని అక్షతలు పడితే తప్ప (ఆయన పెళ్లైతే తప్ప)ఎవరూ ఏ శుభకార్యాన్నీ చేపట్టరు.
3. జగత్తులోని రావణుల్ని తెగనఱికి తన రామ రాజ్యాన్ని స్థాపించబోతున్నానని చెప్పబోవడమే ఈ వివాహపు అంతరార్థం.



**డా॥ మైలవరపు శ్రీనివాసరావు**

ఎం.ఏ. (తెలుగు), ఎం. ఏ. (సంస్కృతం), పిహెచ్.డి.
ప్రిన్సిపాల్, కె. యల్. యన్. సంస్కృత కళాశాల,
5-21-37, 2/6 బ్రాడీపేట, గుంటూరు - 2.
ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 91 - 0863 - 2354611
సెల్ : 9866700425

# శ్రీమద్రామాయణాన్ని గూర్చి

వాల్మీకి మహర్షి రాసిన "శ్రీమద్రామాయణా"న్ని ఈ కాలంలో కూడా చదవాలా ? అనే అనుమానం ఎంతమందికో కలగచ్చు. "చదవాల్సిందే !". అనేది దీనికి సమాధానం. ఎలాగో వివరించడం ఈ సూక్ష్మ వ్యాస లక్షణం.

తన పుత్రునికి పట్టాభిషేకం అనగానే పొంగిపోయిందీ - పట్టాభిషేకం లేదనగానే నేలకొరిగిందీ అయిన కౌసల్య - తన పుత్రుని యోగక్షేమాలే అందటికంటె ముఖ్యమని భావించే నేటి ఇల్లాలికి సంకేతం.

సవతి పుత్రుడు అడవికి వెళ్తున్నా, వాని రక్షణ కోసం తన పుత్రుణ్ణి ఏమాత్రపు అభ్యంతరాన్నీ పెట్టక రాముని వెంట అరణ్యానికి పంపిన సుమిత్ర - లోకాన్ని రక్షించటానికి దేశ సరిహద్దులలో ఉండే సైనికులకి సంకేతం. తన పుత్రుని యోగక్షేమాలే కౌసల్యకి ముఖ్యమైతే, సవతి పుత్రుని యోగక్షేమాలు కూడా తనవే అని భావించిన ఇల్లాలు సుమిత్ర.

లోకం ఏమనుకున్నా, తన పుత్రునికే పట్టాభిషేకం జరగాలని భావించిన కైక స్వార్థబుద్ధి కల ఈ లోకపు ఎందటో తల్లులకి సంకేతం. (దేవతలకి సహాయపడి లోకంలో మానవులనించి నింద పడిన ఇల్లాలు ఈమె. ఇది అంతరార్థం.) అలాగే అన్నదమ్ముల జతలూ, కులగురువుల జతలూ . . . . . . ఇలా కన్పించే అన్ని పాత్రలూ మనకెంతెంతో ఉపదేశాన్నిస్తాయి.

ఇక ఆంజనేయుని సర్వ విశేషాల్నీ, శక్తియుక్తుల్నీ వివరించిన 'సుందరకాండ'లోని విశేషాలు అసంఖ్యాకం.

ఈ అన్ని విశేషాలనీ వివరించడానికి మన దేశానికి **"రామాయణ ప్రవచన సుధాకర, రామాయణ సుధానిధి, భాషా ప్రవీణ, డాక్టర్. మైలవరపు శ్రీనివాసరావు, ఎం.ఏ. (తెలుగు), ఎం. ఏ. (సంస్కృతం), పిహెచ్.డి. సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్, తెనాలి, గుంటూరు జిల్లా గారిని ఆహ్వానించాము.**

వారు మనం జరుపుకోబోయే "శ్రీరామనవమి" కల్యాణ వ్యాఖ్యనీ - "సుందరకాండ" మీద ప్రసంగాన్నీ - అలాగే మన కోరిక మీద భారత, భాగవత విశేషాలనీ, పెళ్లి మంత్రాలకి వివరంగా అర్థాన్నీ మనకి వినిపించబోతున్నారు. 23 గ్రంథాలను వ్రాసిన వారూ, దూరదర్శన్ మొదలైన అన్ని ఛానల్స్‌లో కన్పిస్తూండేవారూ, స్వాతి మొదలైన వార పత్రికల్లో వ్యాసాల్ని రాస్తూండేవారూ, 2500 పైగా శ్రీమద్రామాయణం మీద ప్రసంగాలు చేసిన వారూ వీరు.